Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 333 పేజీలు 8 వెల : 5 మంగళవారం 02 జూన్ 2026






## విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

# పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

**నేటి నవనిర్మాణ సభకు అనుమతి నిరాకరణ**



హైదరాబాద్:జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలంగాణ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన జనసేన నవనిర్మాణ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా జనసేన సభకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించారు జనసేన నేతలు. నవనిర్మాణ సభకు కోర్టులో అనుమతి లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుంది.. అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, సమావేశం అనుమతి కోసం కోర్టును ఆశ్రయించామని చెప్పారు. అయితే.. జనసేన సభను అటు అధికార కాంగ్రెస్, విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జనసేన సభను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. పవన్ కళ్యాణ్ కు స్టాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు టీఆర్ఎస్ చీఫ్ కవిత. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని అన్నారు .




## ఎన్డీఏ కూటమి వరుస

# విజయాలు సాధించాలి

**అందుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలి తునిలో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు**

కాకినాడ:ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. 'పార్టీయే సుప్రీం.. కార్యకర్తే నాయకుడు' అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ పార్టీ సైనికుడిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. తునిలో టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశర చేశారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ అందించడం ద్వారా కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తామని సీఎం తెలిపారు. అలాగే రైతులకు ఉచిత వ్యవసాయ పంపుసెట్లు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ కింద రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ, క్లస్టర్ స్థాయి సమావేశాల్లో మహిళల భాగస్వామ్యాన్ని భారీగా పెంచాలని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం తమ నైతిక బాధ్యత అని చంద్రబాబు చెప్పారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అనంతరం జూన్ 25 నుంచి నాయకులు, కార్యకర్తలు పర్యావరణ హితంగా సైకిళ్లపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని సూచించారు. గత ఎన్నికల్లో సాధించిన 55.5 శాతం ఓట్ల కంటే మరింత ఎక్కువ ప్రజా మద్దతు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన డిక్షనరీలో ఓటమి అనే మాట ఉండకూడదని.. ప్రతి కార్యకర్త ఏకపక్షంగా గెలుపు సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ దివ్యాంగ యువకుడిని ఆప్యాయంగా పలకరించారు. సీఎం స్వయంగా అతని దగ్గరకు వెళ్లి భుజంపై చేయి వేసి ఫోటో దిగడంతో ఆ దివ్యాంగ యువకుడు సంతోషంతో ఉప్పొంగిపోయాడు. యువకుడి తల్లిదండ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతూ, 'మీరంటే మా కుమారుడికి ఎంతో అభిమానం' అని తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్టాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు.

సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు.


2లో..

## జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

**రెండున్నర లక్షల మందిని భాగస్వాములను చేస్తాం**

**వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**



2లో..

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

**రైల్వే జోన్ కల సాకారమయ్యింది**

**రైల్వేజోన్ రాకతో ఉత్తరాంధ్రకు మహర్దశ**

**ఇచ్ఛాపురం సంబరాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్**


2లో..

# మనవాటా మనకు దక్కేలు చర్యలు

- నదీజలాల పై రాజీ లేకుండా చూడాలి
- అంతరాష్ట్ర జలాలను డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి...
- వర్షాకాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి
- పంట మార్పిడి.. పంటల వైవిధ్యతపై రైతులకు అవగాహనకల్పించాలి...
- హైదరాబాద్నగరంలోవాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి
- తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు...
- సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో సాగాలి
- వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు.


2లో..

**ఇప్పటికే 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

# మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు


2లో..

## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

**వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర**

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం


2లో..

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి


2లో..

## ఆదివాసీల సొంతింటి కల

# నెరవేరుస్తున్నాం

- ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్
- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ
- జిల్లా పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిఎం రేవంత్

రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు.



# మనవాటా మనకు దక్కేలు చర్యలు



హైదరాబాద్,
ఎల్‌నినోప్రభావంతోవర్షాభావపరిస్థితులునెలకొంటాయనివాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరిజలాల్లోమన వాటా జలాలు దక్కేలాచూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్రజలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందిం చాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోమవారం సమీక్షనిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జలవిద్యుదత్పత్తికే మహారాష్ట్రవినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికితెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహనకల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటలసాగుతో పాటు అవసరమైనవిత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినసమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులనుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుతపరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలోప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడువెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదలసమయంలోదెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతనవంతెనల నిర్మాణం, ఇతరపనులకువిపత్తునిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వ్యయం చేయాలని సీఎం సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్ పైవరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నీరు నిలిచే 141ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపైముఖ్యమంత్రిఅధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే11వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామని, మిగతా వాటి పనులుకొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులుయుద్ధప్రాతిపదికనచేపట్టాలని.. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్రంజన్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యలపరిష్కారానికి మూగ్గురుకమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లుసమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. వర్షాభావపరిస్థితులునెలకొన్నాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు. పరిస్థితికితగినట్లు తాగు నీరు, విద్యుదుత్పత్తి, సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సీఎం సూచించారు. గాలిదుమ్ములు, భారీ వర్షాలతోట్రాన్స్‌ఫార్మర్లుదెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్‌వణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరానుపునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగితే ప్రజాసమస్యలుపరిష్కారమవుతాయన్నారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా, మండల స్థాయిలోనూ రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలన్నీపరిష్కారమవుతాయని సీఎం అన్నారు.
సమీక్షలో ఎంపీ వేంనరేందర్ రెడ్డి, డీజీపీ సి.వి.ఆనంద్, వివిధ శాఖలఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, దాన కిశోర్, టి.కె.శ్రీదేవి, ఏ.వి.రంగనాథ్, నవీన్ మిట్టల్, సురేంద్ర మోహన్, క్రిస్టినాజోంగ్తూ, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరికమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

### వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర

హైదరాబాద్:రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది. దీంతో ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఐటీ, వాణిజ్య రంగాల విస్తరణతో ఈ ప్రాంతంలో భూముల విలువలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది. ఈూజా వేలం, గత వేలం కలిపి రెండు విడతల్లో టీజీఐఐసీకి దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల కోసం పెట్టుబడిదారులు, సంస్థలు తీవ్ర పోటీ పడుతుండటంతో భూముల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.

## మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

సూర్యాపేట: వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొను గోలు పక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశిం చినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం



ఆదిలాబాద్: ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలనుకుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకుంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొమురం భీం జిల్లాలో పర్యటించిన సీఎం.. కోలామ్ ఆదివాసీ బిడ్డల ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించారు. కొత్తగూడలో 25 ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల సందర్భంగా.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుడుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు



అమరావతి: ఏపీలో జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ సారి 2.5 లక్షల మందిని యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలని, వెస్టర్న్ బైపాస్‌లో 25 వేల మందితో యోగా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పొదుపు చర్యల్లో భాగంగా 30 రోజుల నుంచి 15 రోజులకు కుదించినట్లు తెలిపారు. జూన్ 21న ప్రధాన యోగా కార్యక్రమం వెస్టర్న్ బైపాస్ రోడ్డుపై నిర్వహించాలనే దానిపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులు, బీఆర్ అంబేద్కర్ కోనసీమలో రైతులు, కృష్ణా జిల్లాలో లారీ ఓనర్ల అసోషియేషన్ ద్వారా యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది రెండున్నర లక్షల మందిని భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలిపారు. వెస్టర్న్ బైసాప్‌లో 25 వేల మందితో యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. 2020-25 వరకు మెంటల్ హెల్త్ విషయంలో సగటున 8 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని సత్యకుమార్ తెలిపారు. డయాబెటిక్స్, హైపర్ టెన్షన్‌ల కేసులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. అందుకే ఆధునిక జీవన విధానంలో ధ్యానం చాలా అవసరమన్నారు. జూన్ 1 నుంచి 30 వరకు యోగాకు సంబంధించి యూట్యూబ్ వీడియోలను 3 నిముషాల నుంచి గంట వరకు మంతెన సత్యనారాయణ రాజు తయారు చేసినట్లు తెలిపారు. యోగాను విద్యా కరిక్యులమ్‌లో కూడా చేర్చడం జరిగిందని... వేసవి కాలం తరువాత విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 1 నుంచి జూన్ 20 వరకు యోగాలో వివిధ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసం మీడియా కూడా సహకరించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జూన్ నెలను ఫిజికల్, మెంటల్ హెల్త్‌కు అంకితం చేసుకోవాలని యోగా, నేచరోపతి సలహదారు మంతెన సత్యనారాయణ రాజు పిలుపునిచ్చారు. 90 వీడియోలను ఒక్కొక్కటి 5 నిముషాల నిడివితో రెడీ చేసినట్లు తెలిపారు. 21 వ్యాధులకు సంబంధించి థెరపిటిక్ యోగా వీడియోలు 15 నిముషాలు ఉండేలా తయారు చేశామన్నారు. యోగా పట్ల ఉన్న అనుమానాలు, అపోహలు పోగొట్టేలా 50 వీడియోలు చేసినట్లు చెప్పారు. వీటిని డౌన్ లోడ్ చేసుకోవడానికి వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 8142404888 అనే వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే గూగుల్ లింక్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు.ర

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ




శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైల్వేను అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే కృషి చేసినట్లు చెప్పారు. 'రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లో నిరంతరం మాట్లాడా. ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జి మాత్రమే కాకుండా అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను రూ.12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. ఇచ్ఛాపురం అంటే మూలన ఉండేది కాదు.. ముఖ ద్వారం కాబోతోంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు అని రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ జోన్ కోసం పార్లమెంట్‌లో అనేక పర్యాయాలు పోరాడానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రైల్వే జోన్ సాధన కోసం ఆ రోజుల్లో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో దీక్ష చేపట్టినట్లు గుర్తుచేశారు. నేడు కేంద్ర మంత్రిగా ఉండి దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభమైందన్నారు. 'కొత్త రైల్వేజోన్ ద్వారా ఇక నుంచి మన సమస్యలను మనం తీర్చుకోగలం' అని తెలిపారు. ఇచ్ఛాపురం మండలం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం ఏ.ఏస్ పేట వద్ద సౌత్ కోస్ట్ రైల్వేజోన్ స్వాగత బోర్డ్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ అశోక్ సోమవారం ఆవిష్కరించారు. కొబ్బరికాయ కొట్టి, జోన్ ప్రారంభోత్సవానికి గుర్తుగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. 'గతంలో స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు కృషి చేశారు. 12 సంవత్సరాలుగా నా భుజాలపైన సమస్యను వేసుకొని పోరాడి రైల్వే జోన్‌ను సాధించా' అని చెప్పారు. ఈ సరికొత్త రైల్వే జోన్ ప్రారంభం నేపథ్యంలో తెలుగు ప్రజలకు, ఆంధ్ర రాష్ట్రానికి, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే బలమైన లీడర్ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు శ్రీకాకుళం జిల్లా ప్రజల తరఫున కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

న్యూఢిల్లీ:రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

## విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

ముంబై:విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్‌గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు. విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ - గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ఉపాధి పని కల్పించాలి

**జూపాడుబంగ్లా వ్యాకాస మాధవరం కర్ణ**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూన్ 1**

రాష్ట్రంలో కూటం ప్రభుత్వం ఉపాధి పని కల్పించడంలో నిర్లక్ష్యం వీడి గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించాలి. వర్షాలు లేక కష్టజీవులుకనీసం ఉపాధి పనులకు పోదామంటే ఉపాధి పనులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్ణమా లేక అధికారుల నిర్లక్షణమా అని సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామ సచివాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పనులు కల్పించాలని ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పారుమంచాల బన్నూరు తంగడంచ మల్లెం తదితర గ్రామాలలో ఉపాధి పనులు పెట్టలేదని వెంటనే పని అడిగిన వారందరికీ పని కల్పించాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి శ్రామికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు

ప్రభుత్వం 125 రోజులు ఉపాధి శ్రామికులకు పని కల్పిస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప నిధులు తగినన్ని కేటాయించడం లేదని ఆయన ఆరోపించారు



వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో వలసలు వెళ్లే అవకాశాలు ఉన్నాయని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి శ్రామికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలనీ పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం 700 ఇవ్వాలని 30 రోజులు పని చేసిన ఉపాధి శ్రామికుల అందరికీ పనిముట్లు ఇవ్వాలని పనుల దగ్గర వసతులు కల్పించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రెండు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని ఈ సమస్యలు ప్రభుత్వంపరిష్కారం చెయ్యాలని

గ్రామ సెక్రటరీ శాలు భాష గారికి వినతి పత్రం సమర్పించారు అనంతరం గ్రామ సెక్రెటరీ శాలు భాష మాట్లాడుతూ ఈ సమస్యలు మండల ఉపాధి అధికారులతో మాట్లాడీ ప్రభుత్వం దృష్టికి తెలుపుతానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు

ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు .శ్రామికులు.సూరి శ్రీను నాగరాజు సాహా దేవుడు రాజు. పెద్ద శివన్న. మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేశాలు వేరైనా తెలుగుదేశం ఒక్కటే

**నార్వే లో పర్యటిస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ జూన్ 1**

దేశాలు వేరైనా తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని నార్వే దేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు పర్యటిస్తూ ఆ దేశంలో టిడిపి పార్టీని ఉద్దేశించి కొనియాడారు. ఐక్యరాజ్యసమితి మహిళా ప్రతినిధి బృందంలో భాగంగా నార్వేలోని ఓస్లో నగరానికి సోమవారం చేరుకున్న సందర్భంగా సహచర పార్లమెంట్ సభ్యులు భరత్ , ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లను నార్వే లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆత్మీయంగా స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు.ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా ఒక కుటుంబంలా కలిసి ఉండటం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకతఅని, అదే టిడిపి బలం.ప్రజాసేవే లక్ష్యంగా, ఐక్యతే శక్తిగా ముందుకు సాగుతున్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలుపుతున్నాం అన్నారు. "ప్రాంతాలు వేరైనా... మనసులు ఒక్కటే. దేశాలు వేరైనా... తెలుగుదేశం కుటుంబం ఒక్కటే." అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది వైసిపే

**జిల్లా టిడిపి అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చెరిత, ఎమ్మెల్యేగిత్త**

**నందికొట్కూరు నీలగిరి ఎక్స్ప్రెస్**

గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన గొడ్డలి పార్టీ నాయకులకే సాధ్యం..!! నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య తెలిపారు.

సోమవారం నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం ఘటనను టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేశారని వైసిపి పార్టీ చెందిన కార్యకర్తలే రప్ప రప్పా' అంటూ వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసుకున్నారు అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల హామీ మేరకు డీఎస్సీ నిర్వహించామని, ఇప్పుడు వైసీపీ నేతలు డీఎస్సీ పేరుతో అనవసర హడావిడి చేస్తున్నారని మండిపడ్డారు.అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని



మండిపడ్డారు."మావిగన్"అనగానే శాంతి దూతలమని చెప్పుకుంటారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు

# ముమ్మందు వర్షాభావ పరిస్థితులు

రాజమహేంద్రవరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముందుగానే నాట్లు వేసుకొని పంటలను రక్షించుకోవాలని రైతులకు మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. ముందస్తు నీటి విడుదలతో త్వరగా పంట చేతికి వస్తోందని, దీంతో నష్టాల బారి నుంచి రైతు గట్టెక్కవచ్చాన్నారు. నీటిని పొదుపుగా వాడుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజ్ నుంచి ఖరీఫ్ సీజన్ సాగునీటిని విడుదల చేసినందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. రైతుల సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతులకు మరో రూ.13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రైతు బాగుంటే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందనే సిద్ధాంతంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. కాటన్ బ్యారేజ్లో 117 గేట్లను కొత్తవిగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తగ్గించి రైతులకు మేలు చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఇదిలావుంటే దుక్కి దున్నడం నుంచి పంట విక్రయం వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుతున్న అన్నదాతలకు ఆదాయం అంతంతమాత్రంగానే వస్తోంది. సాగులో తెగుళ్లు, వడగళ్ల వానలు నష్టం మిగల్చగా వరి కోతలతో రైతులకు ఆర్థిక మోత పడుతోంది. ధాన్యాన్ని కల్లాల కు, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, ఇళ్లలోకి తరలించడానికి రవాణా ఛార్జీలు సైతం తడిసి మోపెడవుతున్నాయి. ఇంధనం ధరల హెచ్చు తగ్గులను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు అద్దె ధరలను పెంచేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రబీలో ఎకరానికి పెట్టుబడిగా రూ.40 నుంచి రూ.45 వేలు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు.

# ముగిసిన ఐపిఎల్2026 సంబరం

న్యూఢిల్లీ: దాదాపు రెండునెలల పాటు సాగిన ఐపిఎల్ 2026 సంబరం ముగిసింది. ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా యువ క్రికెటర్లు ఎంతోమంది తమ సత్తా చాటారు. వైభవ్ సూర్యవంశీ లాంటి వారు భవిష్యత్ ఇంటియా టీమ్కు తురుపుముక్కలా కనిపించినట్లే. దాదాపు రెండున్నర నెలల పాటు అభిమానులు సమ్మర్ ఎంజయ్ చేశారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్లో జరిగిన ఐపీఎల్ ఫైల్ మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. వరుసగా రెండో సారి ఐపీఎల్ ట్రోఫీ సాధించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశిరచిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో గుజరాత్ టైటాన్స్ను ఐదు వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్ను కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2026 ఫైల్ పోరులో గుజరాత్ టైటాన్స్పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ 75 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దాంతోపాటు ట్రోఫీని ఈసారి కూడా అభిమానులకే అంకితం చేస్తున్నట్లు వెల్లడించాడు.'కోహ్లీ గురించి చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. కెరీర్లో అతడు సాధించలేనిది అంటూ ఏమీ లేదు. విరాట్ ఎంత గొప్ప ఆటగాడో కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మైదానంలోనే కాదు.. బయట కూడా అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. జట్టులోని ప్రతి ఆటగాడితో మాట్లాడుతుంటాడు. క్రికెట్కు సంబంధించిన విషయాలే కాకుండా జీవితానికి ఉపయోగపడే అంశాలపై కూడా సూచనలు ఇస్తుంటాడు. నేను ఎప్పుడూ విరాట్ను గమనిస్తూ ఉంటాను. నెట్స్లో అతడు చూపించే ఉత్సాహం, మ్యాచ్లో కనిపించే ఎనర్జీ ఒకేలా ఉంటాయి. అదే కోహ్లీ ప్రత్యేకత' అని పాటీదార్ వెల్లడించాడు. ఈ సీజన్లో విరాట్ 675 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరుసగా రెండో కప్పును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది.౹÷నైల్ కోసం ఇక్కడికి వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడును ప్రదర్శించాం. జట్టులోని ప్రతి బౌలర్ను నేను మెన్షన్ చేయాలి. కెప్టెన్గా ఇక్కడ నా ప్రయాణం అద్భుతం. గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది.

# పశ్చమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం**

వాషింగ్టన్: శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్బేస్ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్జీసీ ఏరోస్పేస్ ౹÷టైర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్వై-2 సిల్క్వార్మ్ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఫత్ర, ఎమాద్ మిసైల్స్ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

# కొనసాగుతున్న ఎండల తీవ్రత

**పలు జిల్లాల్లో గతేడాది కన్నా మిన్నగా ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రుతపవనాలు జాడ ఇంకాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరుటితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపంతో నిప్పుల కుంపటిగా ఉన్న రాష్ట్రం ఒక్కసారిగా వాతావరణం సాయంత్రం మారింది. ఆదిలాబాద్ జిల్లా రైతులు మార్కెట్ యార్డులో పోసిన జొన్నలు తడిసి ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు పదిరోజుల్లో ప్రవేశించనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రుతుపవనాలు జూన్ 10 నుంచి 12 తేదీల మధ్య రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నది.

# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రవైటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్రెడ్డి ప్రకటించుకున్న రేవంత్

రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు.

# విశాఖ రైల్వే జోన్ ప్రారంభం.. సంబరాల్లో రైల్వే సంఘాలు.. 'బాలాజీ డివిజన్' ఏర్పాటుకు విజ్ఞప్తి!..

**రేణిగుంట, ఉత్తేజిత జూన్ 01.**

ఆంధ్రప్రదేశ్ విభజన హామీల మేరకు కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా మంజూరు చేసిన రైల్వే జోన్ ఈరోజు అధికారికంగా ప్రారంభం కావడం శుభపరిణామమని రేణిగుంట రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి. జయంత్ కుమార్ పేర్కొన్నారు. జోన్ ప్రారంభోత్సవం సందర్భంగా రేణిగుంటలో రైల్వే సంఘాలు, పెన్షనర్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేశారు.

?ఈ సందర్భంగా జయంత్ కుమార్ మాట్లాడుతూ.. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే దీనితో పాటు రాయలసీమ ప్రాంత రైల్వే నెట్‌వర్క్ బలోపేతానికి 'బాలాజీ డివిజన్' ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. బాలాజీ డివిజన్ ఏర్పాటు కావడం వల్లనే ఈ ప్రాంతం అన్ని



విధాలా పారిశ్రామికంగా, రవాణా పరంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రయాణికుల అవసరాలను, రైల్వేకు ఇక్కడి నుండి వచ్చే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాలాజీ డివిజన్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో బాలాజీ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ కె. గిరిధర్, నాగేంద్ర, బి. సుధాకర్, ఎన్. శ్రీనివాసులు పాల్గొని బాలాజీ డివిజన్ ప్రాధాన్యతను వివరించారు.అలాగే రేణిగుంట రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఎస్. హసన్ సాహెబ్, ట్రెజరర్ ఏ. అన్బు, సహాయ కార్యదర్శులు ఏ. రవీంద్రబాబు, జ్ఞాన శేఖర్, కే. రంగయ్య, ఎస్కే. మునీర్ భాష, టి. సుబ్రహ్మణ్యం, వి. షణ్ముగం, పోసిన వెంకటేశ్వర్లు, నగరం వెంకటరమణ పాల్గొన్నారు.

?వీరితో పాటు రేణిగుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నగేష్, సి.ఆర్.ఎస్ సెక్రటరీ కె. బాబు, సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ కె. సదాశివరెడ్డి, చైర్మన్ కే. బాబు మరియు ఇతర రైల్వే సంఘాల ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# రేణిగుంట ప్రముఖుల జన్మదిన వేడుకలు..శుభాకాంక్షలు తెలిపిన ఎంఏ జబ్బా టెస్ట్ అధ్యక్షులు డాక్టర్ షేక్. ఫరీద్ బాబా...

**రేణిగుంట, ఉత్తేజిత జూన్ 1:**



తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణ రాజకీయ, ఆధ్యాత్మిక రంగాల ప్రముఖుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రేణిగుంట మండల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం ఎల్లమ్మ తల్లి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఏలుమలై రెడ్డిల జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మే జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ షేక్ ఫరీద్ బాబా వీరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సాధారణ వార్డు మెంబర్ స్థాయి నుండి రేణిగుంట పట్టణ అధ్యక్షుడిగా ఎదిగి, గత 20 ఏళ్లుగా పసుపు జెండా నీడలోనే నిలకడగా కొనసాగుతున్న మహబూబ్ బాషాను 'చిరునవ్వుల సారథి'గా కొనియాడారు. అలాగే ఎల్లమ్మ గుడి చైర్మన్‌గా అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ, సొంత ఖర్చులతో ఉత్సవాలు నిర్వహిస్తూ, పేదల శుభకార్యాలకు ఉచితంగా పూలు అందిస్తున్న ఏలుమలై రెడ్డి సేవా నిరతిని ప్రశంసించారు. వీరిద్దరూ ఎల్లమ్మ తల్లి, కలియుగ వైకుంఠుడైన వేంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఫరీద్ బాబా ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 315 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**:జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి, స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత జూన్ 01 :**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ 187, సర్ఫ 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 6, హోంశాఖ 25, పంచాయతీరాజ్ 18, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, ఎస్ ఎస్ ఎల్ ఆర్ 12, రూరల్ డెవలప్మెంట్ 4, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 1, ఏపీఎస్పీడీసీఎల్ 3, ఏపీఎస్ఆర్టీసీ 1, సివిల్ సప్లై 2, తుడా 4, గ్రౌండ్ వాటర్ 1, స్కూల్ ఎడ్యుకేషన్ 5, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ 10, నీటి వనరులు 2, ఉద్యాన శాఖ

3, డిజేబుల్ వెల్ఫేర్ 2, ఫ్యామిలీ వెల్ఫేర్ 2, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ 1, మత్స్యశాఖ 2, సాంఘిక సంక్షేమ శాఖ 1, వ్యవసాయ శాఖ 1, దేవాదాయశాఖ 1, ఎం జె పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ 1 మొత్తం 315 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్

**తిరుపతి, స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత జూన్ 1:**



తిరుపతి జిల్లా మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రెడ్డయ్య సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ భేటీలో కలెక్టర్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో మత్స్యకారుల సంక్షేమం, శాఖాపరమైన అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, మత్స్య పరిశ్రమ వృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్స్య శాఖను మరింత బలోపేతం చేసేందుకు, మత్స్యకారుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డిప్యూటీ డైరెక్టర్ ఎన్. రెడ్డయ్య ఈ సందర్భంగా తెలియజేశారు.

# ట్రాక్టర్ దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

**శ్రీకాళహస్తి,జూన్ 1 ఉత్తేజిత**





: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలో ఆరవ కొత్తూరు గ్రామంలోజరిగిన భారీ ట్రాక్టర్ చోరీ కేసును రూరల్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కేవలం పది రోజుల్లోనే ఇద్దరు ట్రాక్టర్ దొంగలను అరెస్ట్ చేసి రూ.4.50 లక్షల విలువైన ఐషర్ ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు.ఈ నెల 20న అరవకొత్తూరు గ్రామానికి చెందిన రైతు మునివేలు తన ట్రాక్టర్ ను స్కూల్ సమీపంలో పార్క్ చేయగా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు.తిరుపతే జిల్లా ఎస్పీ ఆదేశాలు, డీఎస్పీ పర్యవేక్షణలో నిందితుల కోసం గాలింపు చేపట్టి, వెదురుపట్టు గ్రామానికి చెందిన విన్నమాల చంద్రశేఖర్, పుత్తేరి గ్రామానికి చెందిన మద్దెల సుధీర్లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు వారిని కోర్టులో హాజరుపరిచి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నటు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ చూపించిన సిబ్బంది పి సి ఎస్ అరుణ్ కుమార్,ధనంజయ, భానుతేజలను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్: తిరుపతిలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ...

**తిరుపతి స్టాప్ రిపోర్టర్ ఉత్తేజిత జూన్ 1.**



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరంలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ఎల్.ఎస్. నగర్ 22వ డివిజన్‌లో తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవిలతో కలసి ఆయన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు నాలుగు ప్రత్యేక బృందాల ద్వారా ఇంటెన్సివ్ మోడ్‌లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రత పనులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని 25 కిలోమీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్స్, 65 కిలోమీటర్లకు పైగా ఉన్న ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. డ్రైనేజీలు మూసుకుపోవడం వల్ల వచ్చే వరద సమస్యలను, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను అరికట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పనుల కోసం దాదాపు వెయ్యి మంది మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పాల్గొంటున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక రోజు ఈ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం కొనసాగుతుందన్నారు.గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తిరుపతి ప్రతిష్ఠాత్మక అవార్డు సాధించిందని గుర్తు చేస్తూ, ప్రతిరోజూ వచ్చే 2 లక్షల మంది ఫ్లోటింగ్ జనాభాకు తగినట్లు నగరాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా ఉంచేందుకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా 100 శాతం తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మున్సిపల్ అధికారులు, ఎన్.సి.సి విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే

**తొట్టంబేడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజు నాయుడు**

**తొట్టంబేడు,జూన్ 1 ఉత్తేజిత:**



పేదలకు సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని తొట్టంబేడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజు నాయుడు అన్నారు.ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.మండలంలోని తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలోగల కత్తివారికండ్రిగ,బసవన్నగుంట గిరిజన కాలనీలలో సోమవారం పింఛన్ల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావెళ్ళమునిరాజనాయుడు,మండల అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్, ఏజిపి కమల్ కుమార్,డిప్యూటీ ఎంపీడీవో-2 భార్గవ్ పాల్గొని లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా రావెళ్ళ ముని రాజనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు పెంచిన పింఛన్లను ప్రతి నెలా 1వ తేదీన ఇంటి వద్దే అందిస్తున్నామని తెలిపారు. గిరిజన కాలనీల్లోని అవ్వా తాతల యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హైమవతి,శంకర్ నాయుడు,మణి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి ఎన్నికల హామీలకోసం నిరంతరం కృషి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూన్ 1**

రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూ ఇచ్చిన హామీలను కోసం సామాజిక పింఛన్లు నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కూటమి నాయకులతో కలిసి

పెన్షనర్లతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ2024 ఎన్నికల సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4,000 పింఛన్ అందజేస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు అందుతున్నాయని, వికలాంగులకు వివిధ కేటగిరీల్లో రూ.6,000 నుంచి రూ.15,000 వరకు పింఛన్లు అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్లం పరశురామేశ్వరుడిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు...

**అయ్యన్నపాత్రుడుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ...**



**ఏర్పేడు ఉత్తేజిత జూన్ 1.**

భారత దేశంలో మొదటి శివాలయంగా గుర్తింపు పొందిన గుడిమల్లంలోని శ్రీ పరుశు రామేశ్వర స్వామిని సోమవారం ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, వేద పండితుల ఆధ్వర్యంలో ఆయనకు గుడిమల్లం ఆలయం ముందు చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో, కమిటీ సభ్యులు పల్లం రాజకుమార్ నాయుడు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ చరిత్రను వివరిస్తూ ఆలయ చరిత్రను తెలిపే పుస్తకాన్ని అయ్యన్నపాత్రుడుకు ఆలయ కమిటీ బహుకరించారు. అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆలయ కండువ దుశ్శాలవతో సత్కరించారు. ఆయనతోపాటు ఆయన కుమారుడు చింతకాయల విజయ్ కుమార్ ఈవో మునిశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పల్లం రాజకుమార్ నాయుడు, వేద పండితులు వంశీకృష్ణ శర్మ తదితరులు ఉన్నారు...

# ఎట్టకేలకు లో-ఓల్టేజీ సమస్యకు పరిష్కారం -శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి, జూన్ 1 ఉత్తేజిత:**



శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన బంగారమ్మ కాలనీలో లో-ఓల్టేజీ సమస్యను ఎట్టకేలకు విద్యుత్ శాఖాధికారులు సోమవారం పరిష్కరించారు. విద్యుత్ తీగలు లాగి ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ సరఫరా చేశారు. గత రెండేళ్లుగా బంగారమ్మ కాలనీలోని వంద కుటుంబాల వారు లో-ఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ శాఖాధికారులు రాజకీయ ఒత్తిళ్ల సాకుతో ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ తీగల ఏర్పాటు పనులను మధ్యలోనే ఆపేశారు. దీంతో కాలనీ వాసులు సమస్యను ఇటీవల సీపీఎం శ్రీకాళహస్తి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. సీపీఎం పోరాటం ద్వారా ఎట్టకేలకు అధికారులు దిగొచ్చి సమస్యను పరిష్కరించారు. దీర్ఘకాలికంగా ఉన్న లో-ఓల్టేజీ సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్ ఏడీ సుధాకర్, ఏఈ బాలాజీ పాల్గొన్నారు.

# ఒకటికి మించి బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయా?

ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఒకటికి మించి బ్యాంక్ అకౌంట్లు వాడుతున్నారు. అవసరాల రీత్యా, ఉద్యోగాల రీత్యా ఇలా ఏదైనా కారణం కావొచ్చు. ఎక్కువ బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేస్తున్నారు. వీటిల్లో అన్నీ వినియోగిస్తూ ఉండరు. అయితే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే కొన్ని నష్టాలు ఉంటాయి. ఆ ఇబ్బందులు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.
దాదాపు ప్రతి ఒక్కరి దగ్గర ఇప్పుడు బ్యాంక్ ఖాతా ఉంటుంది. ఉద్యోగాలు చేసే వారికి, ఇంకా పింఛన్లు తీసుకునే వారికి, చదువుకునే వారికి స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ వంటి వాటి కోసం అకౌంట్లు ఓపెన్ చేస్తున్నారు. ఉద్యోగాలు చేసే వారు మాత్రం జాబ్ మారితే దాదాపు కొత్త అకౌంట్ ఓపెన్ చేయాల్సిన పరిస్థితులు ఉంటాయి. అయితే ఇప్పుడు అధిక బ్యాంక్ అకౌంట్లు ఉండటం వల్ల కలిగే ఇబ్బందులేంటో చూద్దాం. చాలా మంది ఉద్యోగాలు మారుతుంటారు. అక్కడి యజమాని వారితో టైఅప్ అయిన బ్యాంకులో శాలరీ అకౌంట్స్ ఓపెన్ చేయిస్తుంటారు. ఇంకా వ్యాపారం, పెట్టుబడులు వంటి వాటి కోసం అదనపు ఖాతాల్ని కలిగి ఉంటారు.



అలాంటప్పుడు బ్యాంక్ అకౌంట్లు పెరిగిపోతుంటాయి. అకౌంట్ హోల్డర్‌కు లాకర్ అవసరం పడినప్పుడు.. ఖాతా ఉన్న బ్యాంకులో లాకర్ దొరక్కపోవచ్చు. అప్పుడు కస్టమర్ వేరే బ్యాంకును ఆశ్రయించి అక్కడ ఖాతా అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. ఇలా సేవింగ్స్ అకౌంట్లు పెరిగిపోతుంటాయి.చాలా మంది తమ జీవిత కాలం పూర్తయ్యేలోగా ఒక్క పెద్ద రుణమైనా తీసుకుంటుంటారు. హోం లోన్, బిజినెస్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏదైనా కావొచ్చు. వడ్డీ రేట్లు సహా ఇతర ఛార్జీలు తక్కువగా ఉండే బ్యాంకుల కోసం వెతుకుతుంటారు. అప్పుడు ఆ బ్యాంకులో అకౌంట్ తెరవాల్సి రావొచ్చు. దాదాపు అన్ని సేవింగ్స్ అకౌంట్లలో కనీస మొత్తం నగదు నిల్వ చేయాల్సి ఉంటుంది. మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకపోతే చాలా బ్యాంకులు నాన్ మెయింటెనెన్స్ ఛార్జీలు విధిస్తుంటాయి. కొన్ని బ్యాంకుల్లో రూ. 1000 కనీస బ్యాలెన్స్‌గా ఉంటే.. ఇంకొన్ని బ్యాంకుల్లో రూ. 25 వేల వరకు కూడా ఉంది.
ఇంకా బ్యాంక్ అకౌంట్లకు డెబిట్ కార్డు ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు సహా బ్యాంకుల్ని బట్టి ఎన్నో రకాల ఛార్జీలు ఉంటాయి. మీ దగ్గర ఎన్ని అకౌంట్లు ఉంటే అన్ని ఛార్జీలు చెల్లించాల్సిందే. శాలరీ అకౌంట్ జీరో బ్యాలెన్స్ అకౌంట్ అయినా దీనితో పెద్దగా ప్రయోజనాలు ఉండవు.
ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉన్నప్పుడు మీరు కాస్ట్ టు బెనిఫిట్ విశ్లేషణ చేయాలి. ప్రతి బ్యాంక్ అకౌంట్ నిర్వహించేందుకు ఎంత డబ్బు కావాలి? మొత్తం సంవత్సరం ఛార్జీలు ఎంత ఉంటాయి? అనేది ముందే చెక్ చేసుకోవాలి. అప్పుడు ముఖ్యమైన కొన్ని అకౌంట్లను మాత్రమే నిర్వహించుకోవచ్చు. అప్పుడు ఛార్జీల భారం తప్పించుకోవచ్చు. డబ్బుల పట్ల నియంత్రణ ఉంటుంది.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..

ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి అదిరే శుభవార్త. విద్యుత్తు వాహనాలపై రాయితీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో ఫేమ్-2 రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగిస్తోంది. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం.
దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్స్, ఆటోలు, కార్ల కొనుగోళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-2పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా రాయితీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ ఫేమ్ 2 పథకాన్ని మరో నాలుగు నెలల పాటు పొడిగిస్తున్నట్లు సమాచారం. అందుకోసం అదనంగా రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ స్కీమ్ 2024 మార్చి 31 తో ముగియనుంది. ఈ క్రమంలో ఈ రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగించాలని కేంద్రం నిర్ణయం



తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.
ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్ 2 రాయితీ పథకాన్ని తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నట్లు సీఎన్‌బీసీ- టీవీ 18 వెల్లడించింది. విద్యుత్తు వాహనాల విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న క్రమంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెరగడంతో విక్రయాలు ఒక్కసారిగా పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నాయి.
ఫేమ్- పేరిట ఇప్పటికే రెండు విడతల్లో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లకు రాయితీలు అందించింది కేంద్ర ప్రభుత్వం. ఫేమ్- 3 ని కూడా తీసుకొచ్చే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సైతం పంపించింది. రూ. 12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజాగా ఫేమ్- 2 పొడిగింపు నేపథ్యంలో ఫేమ్- 3 రాయితీ పథకానికి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫేమ్- 3 దాదాపు రెండేళ్ల పాటు అమలులో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలకు రాయితీలు అందించేందుకు ఫేమ్ 3 తీసుకురానుంది. వాహన్ వెబ్‌సైట్ ప్రకారం 2024 ఫిబ్రవరిలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 24 శాతం పెరిగాయి. 2023, ఫిబ్రవరి నెలలో 66,053 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.. ఈ సారి అవి 81,963 యూనిట్లకు పెరిగింది. ఈ ఆర్థిక 2023-24 ఏడాదిలో 8 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. అందులో ఎక్కువగా టూ వీలర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఎక్కడెక్కడ గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయంటే?



భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండగలు, శుభకార్యాలు, ఇతర వేడుకల సమయాల్లో గోల్డ్ ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బంగారం రేట్లు తనిష్క్, కల్యాణ్ జువెల్లర్స్, మలబార్ గోల్డ్, జోయాలుక్కాస్ ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం. బంగారం రేట్లు కొండెక్కుతున్నా యి. ఇటీవలి కాలంలో వరుసగా భారీగా పెరిగి ఆల్ టైమ్ హైకి చేరిన సంగతి తెలిసిందే. గురువారం రోజు మరోసారి భారీగా పెరిగాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను జూన్ సమీక్షలో తగ్గించొచ్చని సంకేతాలు వచ్చాయి. ఈ కారణంతోనే బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచితే యూఎస్ డాలర్, బాండ్ ఈల్డ్స్ గిరాకీ పెరిగి బంగారానికి విలువ తగ్గుతుంటుంది. అప్పుడు రేట్లు పడిపోతుంటాయి. అదే ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించిన సమయంలో.. బంగారానికి విలువ పెరిగి రేట్లు కూడా పెరుగుతుంటాయి. ఇప్పుడు ఫెడ్ అంచనాల నేపథ్యంలోనే గోల్డ్ రేట్లు జీవన కాల గరిష్టాల్లో కదలాడుతున్నాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో బంగారం ధర గురువారం రోజు 10 గ్రాములకు రూ. 65,298కి చేరుకుంది. మార్చి మొదటి వారంలోనే రూ. 2700 మేర పెరగడం గమనార్హం. దీంతో బంగారం కొనాలనుకునేవారికి షాక్ మీద షాక్ తగులుతుందని చెప్పొచ్చు. బంగారంధరలు ఒక్కో చోటు ఒక్కోలా ఉంటాయని చెప్పొచ్చు. రాష్ట్రాన్ని బట్టి.. నగరాన్ని బట్టి.. క్యారెట్స్‌ను బట్టి.. ఇంకా షాపుల్ని బట్టి కూడా గోల్డ్ రేట్లలో వ్యత్యాసం ఉంటుందని చెప్పొచ్చు. దేశంలోని 4 ఫేమస్ జువెలరీ బ్రాండ్లలో పసిడి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.
గోల్డ్ జువెలరీని షాపుల్లో 22 క్యారెట్లకు చెందినవాటినే విక్రయిస్తారన్న సంగతి తెలిసిందే. తనిష్క్ జువెల్లరీలో ప్రస్తుతం 22 క్యారెట్స్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 62,290 గా ఉంది. మలబార్ గోల్డ్‌లో బంగారం ధర 22 క్యారెట్లపై తులానికి రూ. 60,100 గా ఉంది. జోయాలుక్కాస్, కల్యాణ్ జువెల్లర్స్‌లో కూడా పుత్తడి ధర రూ. 60,100 వద్దే ఉంది. 24 క్యారెట్ల బంగారాన్ని ప్యూర్ గోల్డ్ అని పిలుస్తారు. ఇది బంగారు ఆభరణాలు తయారు చేసేందుకు వీల్లేకుండా ఉంటుంది. ఆభరణాలు తయారు చేసేందుకు 22 క్యారెట్స్ గోల్డ్ ఉపయోగిస్తుంటారు. దీనిలో 91.6 శాతం గోల్డ్ ఉంటుంది. జువెల్లర్స్‌లో 18 క్యారెట్స్, 14 క్యారెట్ల బంగారం కూడా కొనుగోలు చేయొచ్చు. ఈ ధర 22 క్యారెట్ల బంగారం ధర కంటే తక్కువగానే ఉంటుంది.

# మహిళల కోసం స్పెషల్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు మహిళల ఆర్థికాభి వృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం వివిధ రకాల సంక్షేమ, ఆర్థికాభివృద్ధి కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నాయి. వర్గాల వారీగా చాలా రకాల పథకాలు తీసుకొస్తుంటాయి. అయితే, అందులో కొన్ని మాత్రమే ప్రజలకు చేరువుతున్నాయి. చాలా పథకాల పేర్లు కూడా ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. అలాగే ప్రభుత్వాలు, బ్యాంకులు మహిళా సాధికారత కోసం ఎన్నో రకాల పథకాలను అందిస్తున్నాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అందిస్తున్న ఈ పథకాల గురించి ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓసారి తెలుసుకుందాం.
ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. అందులో భాగంగా వారికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయి. సేవింగ్స్ ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులు, రుణాలు వంటి ఎన్నో రకాల ప్రత్యేక పథకాలను తీసుకొచ్చి లబ్ధిచేకూ రుస్తున్నాయి. అలాగే బ్యాంకులు సైతం వివిధ రకాల స్కీమ్స్, ప్రత్యేక ఆఫర్ల ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాయి. మహిళాసాధికారత కోసం దేశీయ అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్త్రీ శక్తి స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రూ.50 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. మరోవైపు.. ఓరియంటల్ బ్యాంక్ మహిళా వికాస్ యోజన పేరుతో మహిళల చిన్న వ్యాపారాలకు రూ. 25 లక్షల వరకు ఎలాంటి కొల్లాటరల్ లేకుండా రుణాలు ఇస్తోంది. అలాగే భారతీయ మహిళా బ్యాంక్, అన్నపూర్ణ స్కీమ్ వంటివి సైతం మహిళల కోసం తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు స్కీమ్ ద్వారా వ్యాపారాలకు కావాల్సిన రుణాలు, గ్రాంట్లను అందించడంతో పాటు శిక్షణ సైతం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. అలాగే మహిళా శక్తి కేంద్రాల ద్వారా కూడా నైపుణ్యాభి వృద్ధిలో శిక్షణ ఇస్తోంది. వీటి ద్వారా మహిళలు ఉపాధి పొందేందుకు కృషి చేస్తోంది. అలాగే మహిళా ఇ-హాత్ ద్వారా తమ వ్యాపారాలు, ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తోంది. అలాగే ముద్రా లోన్స్ లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది. ప్రధాన మంత్రి రోజ్గార్ యోజన, మహిళా ఉద్యమ్ నిధి, ఉద్యోగిని స్కీమ్స్, లక్‌పతిదీదీ స్కీమ్ వంటివి తీసుకొచ్చింది కేంద్రం. మహిళా సాధికారత కోసం చాలా రకాల పథకాలు అందిస్తోంది. పెట్టుబడుల విషయానికి వస్తే.. మహిళా సమ్మాన్ బచత్ పత్ర యోజన ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్. ఈ స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే 10 ఏళ్లలోపు ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ తీసుకొచ్చారు. దీని ద్వారా 8.2 శాతం మేర వడ్డీ కల్పిస్తోంది. అలాగే మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా రెండేళ్ల డిపాజిట్లపై అధిక వడ్డీ కల్పిస్తోంది. వీటితో పాటు నెలవారీ కనీస బ్యాలెన్స్, బ్యాంక్ లావాదేవీల్లో ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయి బ్యాంకులు. వివిధ రకాల లోన్ల ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేట్లపైనా పలు బ్యాంకులు డిస్కౌంట్స్ అందిస్తున్నాయి.

# 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి...

నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్-19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్-19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్టిసియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన తనకు తానుగా తీసుకున్నాడు.

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్న ప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థ లు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీ స్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడి లో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**

అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్- న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.
వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు.
ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే



విషయంపై మాగ్డెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి. అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బెర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిదం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్‌ఎన్‌ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు. రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు.
అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థే సంప్రందించి, అర్హులను గుర్తిస్తుంది.
కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.

# 2035 నాటికి జాబిల్లిపై అణు విద్యుత్ కేంద్రం..

అంతరిక్ష రంగంలో అగ్రదేశాల మధ్య పోటీ తీవ్రతరం అవుతోంది. అయితే, ఇది ఎటువంటి అనర్థాలకు దారితీ స్తుందోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఏకంగా అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి రష్యా, చైనాలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు ఇప్పటికే పట్టాలెక్కినట్టు ప్రకటన చేశాయి. ఇదే నిజమైతే చంద్రుడిపై 2035 నాటికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సిద్ధమవుతుంది. గతేడాది రష్యా చేపట్టిన లూనా-25 మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. చంద్రునిపై అన్వేషణలో మరో కీలక ముంద డుగు పడింది. మనిషి శాశ్వత నివాస కలను వీలైనంత త్వరగా సాకారం చేయాలని రష్యా, చైనాలు భావిస్తున్నాయి. అందుకు అవసరమైన విద్యుత్ తయారీని సోలార్ ప్యానళ్లు తీర్చలేకపోవచ్చునే ఉద్దేశంతో ఏకంగా అణు విద్యుత్కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చాయి. అందుకోసం ఇప్పటికే సంయుక్త కార్యాచరణను ప్రారంభించాయి. ఈ నిర్మాణాన్ని 2033 నుంచి 2035లోపు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇప్పటికే మొదలైందని రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ చీఫ్ యూరీ బోరిసోవ్ వెల్లడించారు. అయితే, ఇది అనుకు న్నంత సులువు కాబోదని యూరీ అంగీకరించారు. కాక పోతే, 'న్యూక్లియర్ స్పేస్ ఎనర్జీ రంగంలో రష్యాకు అపార నైపుణ్యం ఉంది.. ఈ ప్రాజెక్ట్‌కు ఇది బాగా ఉపయోగపడ నుంది... మేం తలపెట్టిన ప్రాజెక్టు చంద్రునిపై మనిషి శాశ్వత ఆవాసం దిశగా కీలక ముందడుగు కానుంది. అక్కడ ముమ్మందు ఎదురయ్యే ఇంధన అవసరాలు, డిమాండ్లను తీర్చేందుకు సోలార్ ప్యానళ్లు సరిపోవు... అణు విద్యుతే ఇందుకు సమర్థమైన ప్రత్యామ్నాయం. కాబట్టి బాగా ఆలోచించిన మీదట ఈ ప్రాజెక్టును ప్రారంభించాం' అని ఆయన వివరించారు. కానీ, చంద్రునిపై అణు విద్యుత్కేంద్రం ఏర్పాటు మాటల్లో చెప్పినంత సులువేమీ కాదు. ఇందుకోసం ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు యూరీ వెల్లడించారు. తొలి దశలో మానవ ప్రమేయం లేకుండా చంద్రునిపై అణు ప్లాంటు స్థాపన ప్రయత్నాలు పూర్తి ఆటోమేటెడ్ పద్ధతిలో సాగు తాయి. ఇందుకోసం ప్రధానంగా రోబోల రంగంలోకి దింపి.. వాటి సాయంతో పని నడిపిస్తారు. స్పేస్ టగ్‌బోట్ పేరిట అణు విద్యుత్‌తో నడిచే వ్యోమనౌకను అభివృద్ధి చేసే యోచనలో రష్యా ఉంది. ఇందులో భారీ అణు రియాక్టర్‌తో పాటు హై పవర్ టర్బైన్లు కూడా ఉంటాయి. విద్యుత్కేంద్రం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని చంద్రునిపైకి దాని ద్వారా పంపుతారు. నిర్మాణ క్రమంలో వెలువడే అంతరిక్ష వ్యర్థాలు తదితరాలను ఈ నౌక శుద్ధి చేస్తుంది. జాబిల్లిపై అణు విద్యుత్కేంద్రం నిర్మాణంలో ఇమిడి ఉన్న అనేక సాంకే తిక సమస్యలను అధిగమించడంలో రష్యా, చైనా తలమున కలయ్యాయి. కానీ, న్యూక్లియర్ పవర్ ప్లాంటును ఎప్పటిక ప్పుడు చల్లబరచడం అత్యంత కఠినమైన సవాళ్లతో కూడు కున్నది. గతేడాది, చంద్రుడిపై అన్వేషణకు రష్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లూనా 25 ప్రయోగం విఫలమై ంది. వ్యోమనౌక దక్షిణ ధ్రువాన్ని చేరే క్రమంలో అదుపు తప్పి పేలిపోయింది. ఆ ఎదురుదెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయినా, అణు కేంద్రం విషయంలో వెనక్కు తగ్గకూడదనే పట్టుదలగా ఉంది. చైనాతో కలిసి మానవసహిత జాబిల్లి యాత్ర, ఆ వెంటనే చంద్రునిపై శాశ్వత కేంద్రం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా కూడా 2030 నాటికల్లా తొలి వ్యోమగామిని చంద్రునిపైకి పంపడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎర్ర సముద్రంలో కార్గో నౌకపై హౌతీలు క్షిపణి దాడి..

గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని గత అక్టోబరు 8 నుంచి ఇజ్రాయేల్ సైన్యాలు భీకర దాడులు చేస్తున్నాయి. తమ దేశంలోకి చొరబడి మారణహోమా న్ని సృష్టించిన హమాస్ ముష్కరులపై ప్రతీకారంతో ఇజ్రాయేల్ యుద్ధం సాగిస్తోంది. అటు, హమాస్‌కు మద్దతుగా పలు ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు.. ఇజ్రాయేల్, దాని మిత్ర దేశాల కార్యాల యాలు, నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. కార్గో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. తాజాగా, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. నౌక కూడా దాడిలో దెబ్బతింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు ధ్రువీకరించారు.
గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. యెమెన్ నగరం ఎడెన్‌కు 90 కి.మీ దూరంలో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 11.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బార్బడోస్ జెండా ఉన్న ఈ నౌక చైనా నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నట్లు ట్రాకింగ్ డాటా వెల్లడించింది. గాజాపై ఇజ్రాయేల్ దాడులను వ్యతిరేకిస్తూ పాలస్తీనాకు మద్దతుగా గత నవంబరు నుంచి కార్గో నౌకలపై హూతీ తిరుగుబాటుదారులు చేస్తున్న దాడుల్లో ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి. గ్రీస్ యాజమాన్యానికి చెందిన 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌక బార్బడోస్ జెండాతో వెళుతుండగా ఈ దాడి చోటుచేసుకుంది. దీంతో నౌకకు భారీ ఎత్తున నష్టం వాటిల్లినట్లు యాజమాన్యం తెలిపింది. అటు, హౌతీలు మాత్రం తమ హెచ్చరికలను నౌక సిబ్బంది పట్టించుకోలేదని ప్రకటన చేయడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన యెమెన్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం... అమాయకులైన ముగ్గురు నౌకా సిబ్బంది చనిపోయారని, ఇది చాలా బాధకరమైన అంశమని పేర్కొంది. నౌకలపై పదే పదే హూతీలు నిర్లక్ష్యపూరితంగా దాడులకు పాల్పడుతూ అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతం కలిగిస్తున్నారని మండిపడింది. ఇది వెంటనే ఆపాలని ఉద్ఘాటించింది. దాడి సమాచారం అందిన వెంటనే నౌక, సిబ్బందికి రక్షణగా అమెరికా నేతృత్వంలోని యుద్ధనౌకలు వెళ్లినట్లు సమాచారం.

# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్స్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.


తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కువసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను




ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# వండిన తర్వాత మాత్రమే తినాలి..








పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..







పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పౌడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే ్ఉంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..





చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్స్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కుని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.



# చాంపియన్ వన్స్‌మోర్

# రెండో కప్పు.. భలే కిక్కు





రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన ఐపీఎల్-19 ఫైనల్లో ఈ డిఫెండింగ్ ఛాంపియన్ 5 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. మొదట గుజరాత్ తీవ్రంగా తడబడింది. బెంగళూరు బౌలర్ల ధాటికి 8 వికెట్లకు 155 పరుగులే చేయగలిగింది. రసిఖ్ సలామ్ (3/27), భువనేశ్వర్ (2/29), హేజిల్‌వుడ్ (2/37), కృనాల్ పాండ్య (1/23) ఆ జట్టును దెబ్బతీశారు. వాషింగ్టన్ సుందర్ (50 నాటౌట్; 37 బంతుల్లో 5ఐ4) టాప్ స్కోరర్. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కోహ్లి (75 నాటౌట్; 42 బంతుల్లో 9ఐ4, 3ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని ఆర్సీబీ 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వెంకటేశ్ అయ్యర్ (32; 16 బంతుల్లో 4ఐ4, 2ఐ6) రాణించాడు. తొలి క్వాలిఫయర్‌లో బెంగళూరు 92 పరుగుల తేడాతో గుజరాత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే నిలిచిన విరాట్: తక్కువ లక్ష్యాన్నే నిర్దేశించినా.. ఆర్సీబీపై ఒత్తిడి తేవడానికి టైటాన్స్ ప్రయత్నించింది. కానీ ఆ జట్టుకు కోహ్లి అడ్డుగా నిలిచాడు. కడవరకూ క్రీజులో ఉండి తన జట్టును గెలిపించాడు. గుజరాత్ బ్యాటర్లు తడబడ్డ అదే పిచ్‌పై ఛేదనను బెంగళూరు ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు కోహ్లి, వెంకటేశ్ అయ్యర్ ధనాధన్ షాట్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రబాడ ఓవర్లో అయ్యర్ మూడు ఫోర్లు, సిక్స్ బాదాడు. సిరాజ్ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన కోహ్లి.. రబాడ బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6, 4తో విరుచుకుపడ్డాడు. 4 ఓవర్లకే 55/0తో లక్ష్యాన్ని మరింత తేలికగా మార్చుకుంది ఆర్సీబీ. ఆ దశలో వరుస ఓవర్లలో అయ్యర్, పడిక్కల్ (1)ను ఔట్ చేసి పోటీలోకి వచ్చే ప్రయత్నం చేసింది టైటాన్స్. కానీ పాటీదార్ (15)తో కలిసి కోహ్లి ఇన్నింగ్స్ నడిపించాడు. పరుగుల వేగం తగ్గినా ఆర్సీబీ కంగారూ పడాల్సిన అవసరం లేకపోయింది. 8 ఓవర్లకు స్కోరు 88/2. కానీ రషీద్ ఖాన్ ఒకే ఓవర్లో పాటీదార్, కృనాల్ (1)ను ఔట్ చేసి మ్యాచ్‌లో కాస్త ఆసక్తి నింపాడు. గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆ తర్వాత పరుగులు అంత తేలికగా రాలేదు. కానీ చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించిన కోహ్లి.. ఎలాంటి నాటకీయతకు అవకాశమివ్వలేదు. టిమ్ డేవిడ్ (24; 17 బంతుల్లో 3ఐ4, 1ఐ6), జితేశ్ శర్మ (11 నాటౌట్)లతో కలిసి పని పూర్తి చేశాడు.

తేలిపోయిన గుజరాత్: మొదట టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న బెంగళూరు బంతితో సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మందకొడి పిచ్‌పై షాట్లు ఆడడం టైటాన్స్‌కు కష్టమైపోయింది. టాప్ ఆర్డర్‌పై అతిగా ఆధారపడ్డందుకు ఆ జట్టు మూల్యం చెల్లించుకుంది. పేసర్లు భువనేశ్వర్, హేజిల్‌వుడ్ మరోసారి సత్తా చాటారు. మూడో ఓవర్లో గిల్ (10)ను ఔట్ చేయడం ద్వారా టైటాన్స్ పతనాన్ని హేజిల్‌వుడ్ ఆరంభించగా.. తర్వాతి ఓవర్లో సుదర్శన్ (12)ను భువి ఔట్ చేశాడు. అక్కడి నుంచి టైటాన్స్‌కు అన్నీ కష్టాలే. వికెట్లు క్రమం తప్పకుండా పోగా.. స్కోరు బోర్డు కష్టంగా కదలింది. నిశాంత్ సింధు (20), బట్లర్ (19) జట్టును ఆదుకునేందుకు ప్రయత్నించారు కానీ.. అది కాసేపే. 13వ ఓవర్లో బట్లర్ స్టంపౌటయ్యే సమయానికి స్కోరు 73 మాత్రమే. అయితే మరో ఎండ్‌లో సుందర్ నిలబడ్డాడు. అర్షద్ ఖాన్ (15), తెవాతియా (7), హోల్డర్ (7), రషీద్ ఖాన్ (7) ఔటైనా.. సుందర్ నిలబడడంతో గుజరాత్ జట్టు కష్టంగానైనా 150 దాటింది.

గుజరాత్ ఇన్నింగ్స్: సుదర్శన్ (సి) జితేశ్ (బి) భువనేశ్వర్ 12; గిల్ (సి) పాటీదార్ (బి) హేజిల్‌వుడ్ 10; నిశాంత్ (సి) పడిక్కల్ (బి) రసిఖ్ 20; బట్లర్ (స్టంప్డ్) జితేశ్ (బి) కృనాల్ 19; సుందర్ నాటౌట్ 50; అర్షద్ (సి) రసిఖ్ (బి) హేజిల్‌వుడ్ 15; తెవాతియా (సి) పాటీదార్ (బి) రసిఖ్ 7; హోల్డర్ (సి) హేజిల్‌వుడ్ (బి) భువనేశ్వర్ 7; రషీద్ ఖాన్ (సి) షెపర్డ్ (బి) రసిఖ్ 7; రబాడ నాటౌట్ 3; ఎక్స్‌ట్రాలు 5 మొత్తం: (20 ఓవర్లలో 8 వికెట్లకు) 155; వికెట్ల పతనం: 1-22, 2-26, 3-55, 4-73, 5-99, 6-115, 7-142, 8-151; బౌలింగ్: డఫీ 4-0-38-0; భువనేశ్వర్ 4-0-29-2; హేజిల్‌వుడ్ 4-0-37-2; రసిఖ్ 4-0-27-3; కృనాల్ 4-0-23-1.

బెంగళూరు ఇన్నింగ్స్: వెంకటేశ్ (సి) రబాడ (బి) సిరాజ్ 32: కోహ్లి నాటౌట్ 75; పడిక్కల్ (సి) అర్షద్ (బి) రబాడ 1; పాటీదార్ (సి) రబాడ (బి) రషీద్ 15; కృనాల్ ఎల్బీ (బి) రషీద్ 1; డేవిడ్ (సి) బట్లర్ (బి) అర్షద్ 24; జితేశ్ నాటౌట్ 11; ఎక్స్‌ట్రాలు 2; మొత్తం: (18 ఓవర్లలో 5 వికెట్లకు) 161; వికెట్ల పతనం: 1-62, 2-63, 3-89, 4-91, 5-132; బౌలింగ్: సిరాజ్ 4-0-36-1; రబాడ 3-0-44-1; హోల్డర్ 2-0-16-0; రషీద్ 4-0-25-2; అర్షద్ 4-0-32-1; ప్రసిద్ధ్ 1-0-7-0

### బలహీనత మీద కొట్టారు

ఒక పెద్ద మ్యాచ్‌లో మన బలాన్ని బట్టి ఆడడం కంటే ప్రత్యర్థి బలహీనతను చూసి దెబ్బ కొట్టడం కీలకం. ఆర్సీబీ ఆదివారం అదే చేసింది. ఈ సీజన్లో ఫైనల్ ముందు వరకు గుజరాత్ చేసిన మొత్తం పరుగుల్లో 65 శాతం సాధించింది టాప్-3 బ్యాటర్లే. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్.. మూడో నంబర్ బ్యాటర్ జోస్ బట్లర్‌లే జట్టు బ్యాటింగ్ భారాన్నంతా మోస్తూ వచ్చారు. అయితే క్వాలిఫయర్-1లో ఓపెనర్లను త్వరగా ఔట్ చేసి గుజరాత్‌ను దెబ్బ తీసిన ఆర్సీబీ.. ఫైనల్లోనూ అదే చేసింది. రెండో క్వాలిఫయర్లో ఏకంగా 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఓపెనర్లను 26 పరుగులకే పెవిలియన్ చేర్చడంతో గుజరాత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. బట్లర్ కాసేపు నిలిచినా, అతను పెద్ద స్కోరు చేయకుండానే వెనుదిరగడంతో జీటీ పనైపోయింది. టాప్-3 బ్యాటర్ల మీద అతిగా ఆధారపడడం జీటీ కొంప ముంచింది. ఆ బలహీనత మీదే దెబ్బ కొట్టి కప్పు ఎగరేసుకుపోయింది ఆర్సీబీ.






# పులి–మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణేశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.




# వారణాసి స్టిల్స్ లీక్..
# జక్కన్న మౌనం



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.




# రికార్డులు తిరగరాస్తున్న కరుప్పు
## 300 కోట్ల వసూళ్లను దాటిన మూవీ

తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.




## దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో
# రోమాచంకం

అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# కరిష్మాకపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్



బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ఎ÷–లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.

# అజిత్ కుమార్‌కు మాతృవియోగం



తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు అజిత్ కుమార్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి మోహిని మణి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 84 ఏళ్ల మోహిని మణి మరణవార్త తెలిసిన వెంటనే తమిళ సినీ వర్గాలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో అజిత్ కుమార్‌తో పాటు అనూప్ కుమార్, అనిల్ కుమార్ కూడా ఉన్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ఉండే మోహిని మణి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది.2023లో అజిత్ తండ్రి పి.ఎస్. మణి అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. తల్లి మరణవార్త అందుకున్న వెంటనే విదేశాల్లో ఉన్న అజిత్ కుమార్ అత్యవసరంగా చెన్నైకి బయలుదేరినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.